**భారత ఉన్నత న్యాయస్థానము వారి సమక్షంలో**

(సివిల్ అప్పీల్ విచారణాధికార పరిధి)

సివిల్ అప్పీల్ సంఖ్య : 4096 / 2022

(@ ఎస్ ఎల్ పి(సి) నంబర్ 7452/2022)

లేవాకు పెద్ద రెడ్డమ్మ మరియు ఇతరులు ..... అప్పీలు దారులు

వర్సెస్

గొట్టుముక్కుల వెంకట సుబ్బమ్మ మరొకరు ....... ప్రతివాదులు

**ఆదేశాలు**

నోటీసులు జారీ చేయడమైనది.

మొదటి ప్రతి వాది తరపున శ్రీ మహఫోజ్ ఆసన్ నోటీసు తీసుకోవడానికి అంగీకరించారు.

అనుమతి మంజూరు చేయడమైనది.

విచారణ న్యాయస్థానం అప్పీలుదారులు సివిల్ ప్రొసీజర్ కోడ్ 1908 లోని ఆర్డర్ 8 నియమం సంఖ్య 1 క్రింద అదనపు దస్త్రాలను న్యాయస్థానం ముందు ప్రవేశ పెట్టడానికి తిరసస్కరిస్తూ ఇచ్చిన తీర్పును రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం సమర్ధించింది. దానికి వ్యతిరేకంగా సదరు దావాలోని 2 నుంచి 5 వరకు వున్న ప్రతివాదులు సదరు ఆదేశాలపై ఆందోళనతో ప్రస్తుత అప్పీలు ధాఖలు చేశారు.

విచారణ న్యాయస్థానం అదే విధంగా రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం కూడా ప్రతివాదులు పత్రాలను సమర్పించడానికి అనుమతి ఇవ్వకుండా తీవ్రమైన తప్పు చేశాయని మేము భావిస్తున్నాము. సదరు దస్త్రాల ఆవశ్యకతను విచారణ న్యాయస్థానం

సదరు సాక్షాలను పొందుపరిచే విషయమై పరిశీలించవచ్చు కానీ, కక్షి దారులను కొంత ఆలస్యం అయిందన్న కారణంతో తిరస్కరించడం న్యాయనిరాకరణకు దారి తీస్తుంది.

విధివిధానాలు మరియు నియమాలు, న్యాయం చేయడానికి మాత్రమే పొందుపరచబడినవి అని ఇప్పటికే నొక్కి వక్కాణించడమైనది. కావున కొంత ఆలస్యం ఉన్నప్పటికీ, విచారణ న్యాయస్థానం సదరు దస్త్రాలను ప్రవేశపెట్టడాన్ని తిరస్కరించకుండా కొంత ఖర్చులను విధించి అనుమతించి ఉండవలసినది.

అందువల్ల ప్రస్తుత అప్పీలును ఆమోదించడమైనది. పర్యావసానంగా, విచారణ న్యాయస్థానం మరియు రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయడమైనది. అప్పీలుదారులు/ప్రతివాదుల సంఖ్య 2 నుంచి 5, విచారణ న్యాయస్థానంలో పత్రాలను ప్రవేశపెట్టడానికి మరియు చట్టానికి అనుగుణంగా నిరూపించడానికి అనుమతిస్తూ ఆదేశాలు జారీ చేయడమైనది.

చివరిలో న్యాయవాది శ్రీ నజ్కి వాదనలు వినిపిస్తూ, ఇప్పుడు అర్జీదారులు సమర్పించిన పత్రాల ఆధారంగా ప్రతి వాదులు ఏదైనా అదనపు సాక్షాలను ప్రవేశపెట్టడానికి అనుమతి ఇవ్వాలని కోరారు. మేము సదరు అభ్యర్థనను అంగీకరిస్తున్నాము. వాది ప్రవేశపెట్టిన సాక్ష్యాన్ని తిరస్కరించడానికి ప్రతివాదులకు సాక్ష్యాలు ఏమైనా ఉంటే, వారు అదనపు సాక్ష్యాలను ప్రవేశ పెట్టవచ్చు.

ఈ వాజ్యానికి సంబంధించి పెండింగ్ లో ఉన్న ఏమైనా ఇతర అర్జీలు ఉంటే వాటిని ముగించి వేయడమైనది.

జస్టిస్ హేమంత్ గుప్తా

జస్టిస్ వి రామసుబ్రమణ్యన్

న్యూఢిల్లీ